## క్లుప్తంగా

### విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం

**మోత్కూరు** : మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ సీడీపీఓ సూరజ్ యాదమ్మతో పాటు చేపూరి సరస్వతి, మోత్కూరు సుజాత, సూరోజు జ్యోతిలు ఆదివారం విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేసిన విశిష్ట సేవా పురస్కారాలను తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసోజు శ్రీనువాస్, సోము తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎంపీపీ భాగ్యశ్రీకి సన్మానం**

**ఆత్మకూరు(ఎం)** : మండలంలోని కప్రాయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీ వివిధ రంగాల్లో సేవలను అందించినందుకు గానూ విశ్వబ్రహ్మణ సేవా సంఘం నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ చేతుల మీదుగా సేవలను గుర్తించి విశిష్ట సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యశ్రీని పలువురు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసోజు శ్రీనువాస్, ప్రధాన కార్యదర్శి పెందోట సోము తదితరులు పాల్గొన్నారు.

### సమావేశాన్ని జయప్రదం చేయాలి

**చౌటుప్పల్** : పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ అన్నారు. ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, ఎండీ.పాష, శ్రీశైలం, లక్ష్మణ్, స్వామి, శ్రీనివాస్, స్వామి, రమేష్, రాములు, రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, దాసు, రాజు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయం

**బొమ్మలరామారం** : రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, వినయ్, కోటేష్, రమేష్, శ్రీరాములు, భిక్షపతి, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**మోటకొండూర్** : మండల కేంద్రానికి చెందిన కాంబోజు మల్లయ్యకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.20వేల చెక్కును ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు బాధితుడి ఇంటి వద్ద అందజేశారు. కార్యక్రమంలో భూమండ్ల సుధీర్, నర్సింగ్ యాదవ్, జంగారెడ్డి, నాగమణి, నర్సింహ, బురాన్ తదితరులు ఉన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని కాచారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పార్లెల్లి ఆంజనేయులుకు బీఆర్‌ఎస్ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు కంటివెలుగు శిబిరం

**భూదాన్‌పోచంపల్లి** : పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో వినోబాభావే మందిరంలో సోమవారం కంటివెలుగు శిబిరం ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### చంద్రశేఖర్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో జర్నలిస్ట్ కర్నాటి చంద్రశేఖర్ దశదినకర్మను ఆదివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరిలు చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, అంజిరెడ్డి, సూరపల్లి వెంకటేశం, వడ్డేపల్లి రాములుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**తుర్కపల్లి** : మండలంలోని దత్తాయిపల్లి గ్రామానికి చెందిన బత్తిని బాలయ్య గౌడ్ కుటుంబాన్ని సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ, సుద్దాల దక్షిణ మూర్తి పరామర్శించారు. అనంతరం రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎరుకల స్వామి, గంధం నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు దూరంగా రైతు వేదికలు

- 3 నుంచి 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న భవనాలు
- అవగాహన సదస్సులకు వెళ్లడానికి ఆసక్తి చూపని రైతులు


బీబీనగర్‌కు 2కిలో మీటర్ల దూరంలో నిర్మించిన రైతు వేదిక


క్లస్టర్ గ్రామాలకు దూరంగా నిర్మించిన రాయరావుపేట రైతు వేదిక

**బీబీనగర్** : పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు, రైతులందరూ ఒక చోట సమావేశమై వ్యవసాయరంగంపై చర్చించుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏర్పా టు చేసిన రైతువేదికలు ఊరి చివరన గ్రామాలకు దూరంగా నిర్మించడంతో నిరుపయోగంగా మారాయి. మండలంలోని మొత్తం 34గ్రామ పంచాయతీలు ఉండగా వాటికి అదనంగా మరో 16కు పైగా ఆవాస గ్రామాలు ఉన్నాయి. కాగా వ్యవసాయశాఖ అధికారులు మండలంలోని బీబీనగర్, బ్రహ్మణపల్లి, రాయరావుపేట, పడమటిసోమారం గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి రైతు వేదికలను నిర్మించారు.

**రైతుల అనాసక్తి..**

క్లస్టర్ల వారీగా ఒక్కో రైతువేదిక భవనాన్ని సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించారు. ఈ రైతు వేదికలను ఏడాది క్రితమే ప్రారంభించారు. కానీ క్లస్టర్‌కు పలు గ్రామాలు 3 కిలోమీటర్ల దూరం నుంచి 8కిలోమీటర్ల దూరం ఉన్నాయి. దీంతో ప్రతి బుధవారం, శుక్రవారం రైతు వేదికల్లో ఏర్పాటు చేసే అవగాహన సదస్సులకు రావడానికి రైతులు ఆసక్తి చూపడం లేదు. జన సంచారం లేని చోట రైతు వేదికలు నిర్మించడంతో వ్యవసాయ అధికారులు సైతం రైతు వేదికలకు వెళ్లకుండా గ్రామాల్లో ఫీల్డ్ విజిట్ చేసి విధులు పూర్తి చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఊరికి దూరంగా ఉన్న రైతు వేదికలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు కూడా రైతువేదికలను పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతువేదికలు అలంకార ప్రాయంగా మారుతున్నాయని పలువురు వాపోతున్నారు.

**5 కిలో మీటర్ల దూరం ఉంది**



మా గ్రామం నుంచి 5 కిలో మీటర్ల దూరంలో రైతు వేదిక భవనాన్ని నిర్మించారు. దీంతో రైతు వేదికలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే వెళ్లలేకపోతున్నాం. రైతులకు అనుకూలమైన చోట్ల కాకుండా భవనాలను దూరంగా నిర్మించడంతో అవి నిరుపయోగంగా మారాయి.

– శ్రీనివాస్‌రెడ్డి, భట్టుగూడెం

**సమావేశాలకు వెళ్లలేక పోతున్నాం**



రైతు వేదిక ఆరు కిలో మీటర్ల దూరంలో ఉండడంతో రైతువేదికలో ఇస్తున్న పంటల సాగు శిక్షణ, అవగాహన కార్యక్రమాలకు వెళ్లలేక పోతున్నాం. ఆరు కిలోమీటర్లు వెళ్లేందుకు రవాణా సౌకర్యం సరిగ్గా లేక రైతులు ఎవరూ వెళ్లడం లేదు.

– రాజు, బీబీనగర్

**రైతులు ఆసక్తి చూపడం లేదు**

రైతు వేదికల్లో వారానికి రెండు సార్లు పంట సాగు, వాటి సంరక్షణ చర్యలు, ఇతర అంశాలపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. అయినా రైతులు భవనాలకు రావడానికి రైతులు ఆసక్తి చూపడం లేదు. భవనాలు దూరంగా ఉండడంతో వాహన ట్రాన్స్‌పోర్టు చార్జీలు అడుగుతున్నారు.

– దీప్తి, ఏఓ, బీబీనగర్

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దిష్టిబొమ్మ దహనం


భువనగిరి : సీఐ సత్యనారాయణకు ఫిర్యాదు అందజేస్తున్న బీజేపీ నాయకులు

**భువనగిరి** : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పట్ల ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం పట్టణ సీఐ సత్యనారాయణకు ఫిర్యాద చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్లనర్సింగ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, నీలం రమేష్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోళ్ల బక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బలరాం, నాయకులు నల్లమాసు వెంకటేశ్వర్లు, జనగాం నర్సింహ్మాచారి, ఎంగిలి లక్ష్మణ్, సుధాకర్, శ్రీశైలం, సంతోష్, వెంటేష్, నగేష్,బసవయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట** : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆదివారం రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో పలువురు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినవారిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు అక్కెనపల్లి సైదులు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, బాత్క నరేష్, రేఖ నర్సింహ, పండుగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్ క్రషర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న మైలారం జంగయ్య

**బొమ్మలరామారం** : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా జనావాసాలకు ఇబ్బందులు కలిగేలా ఇష్టానుసారంగా పేలుళ్లు జరుపుతున్న స్టోన్ క్రషర్‌లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రజా సంఘాల జేఏసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతోనే క్రషర్ యజమానులు రెచ్చిపోతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు చేస్తున్నా ప్రజల గోడు ఎవరికి పట్టడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి కంకర మిల్లుల యజమానులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. సమావేశంలో వట్టిపల్లి సుదర్శన్, మైలారం సుదర్శన్, ఆశయ్య, రాంబాబు, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కల్యాణ మహోత్సవం


వలిగొండ : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు


రాజాపేట : వీరభద్రస్వామి కల్యాణం వీక్షిస్తున్న భక్తులు

**వలిగొండ** : మండలంలోని మందాపురంలోని గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం భూపాల్ రెడ్డి, కుసంగి రాములు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట** : మండలంలోని పాముకుంట గ్రామంలో వీరభద్రస్వామి కల్యాణోత్సవంలో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దంపతులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి మహిళలు వడిబియ్యాలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, రాపోలు వీరభద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, నవీన్ రెడ్డి, భద్రారెడ్డి, స్వామి, తానీషా, కనకయ్య, రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, వెంకటరమణ పాల్గొన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మోటకొండూర్ : వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ మధుసూదన్

**మోటకొండూర్** : దోపిడీలు, అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ మధుసూదన్ అన్నారు. ఆదివారం మండలంలోని కాటేపల్లి, దిలావర్‌పూర్ మోత్కూర్–రాయిగిరి రోడ్డుపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. పండగలకు శుభకార్యాలకు నగలు ధరించిన సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో కొత్తగా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో కానిస్టేబళ్లు మహేష్, దేవేందర్, జాన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, జలీల్ తదితరులు ఉన్నారు.

**అడ్డగూడూరు** : గుర్తుతెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గుర్తు తెలియని దుండగులు వరుస చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలో కనిపిస్తే 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి


భువనగిరి టౌన్ : మహిళలను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

**భువనగిరిటౌన్** : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి అన్నారు. బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పుసునాధి సంతోష్, జిల్లా ఇన్‌చార్జ్ బండారు రవివర్ధన్, జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, రాంచంద్రయ్య, వడ్డెపల్లి దాసు, లావణ్య, లలిత, జహంగీర్, బర్రె నాగేశ్, స్వామి, రావుల రాజు పాల్గొన్నారు.

**ఆటల పోటీలు**

**చౌటుప్పల్** : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకూర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకూర్ల మురళి, బడుగు శ్రీరాములు, బి.సునిత, కె.సునిత, సుజాత, సుల్తానా, జయలక్ష్మీ, అనిత, ప్రమీల, స్వాతి పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ పండుగ


భువనగిరి టౌన్ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి** : మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా దుర్గమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్** : మండలంలోని మాదారం గ్రామంలో ఆదివారం జరిగిన దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుగుంట్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సురేష్‌గౌడ్, కృష్ణ, నర్సింహ గౌడ్, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

### బీరప్ప ఆలయ ఉత్సవాలు

**ఆత్మకూరు(ఎం)** : మండలంలోని తుక్కాపురంలో శ్రీబీరప్ప దేవాలయ ఉత్సవాలను గొల్లకుర్మలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల బియ్యం, బోనాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దయ్యాల రాజు, రవి, నోముల సిద్దయ్య, కవిడె శ్రీను, నోముల వెంకటయ్య, బర్మా శ్రీను, కవిడె స్వామి, బాలనర్సయ్య పాల్గొన్నారు.

### బస్సు సౌకర్యం కల్పించాలని రాస్తారోకో

**భువనగిరి** : సికింద్రాబాద్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును మండలంలోని రెడ్డినాయక్ పాత, కొత్త తండాల మీదగా నడపాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజీనాయ్, మాజీ సర్పంచ్ రఘునాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న తండావాసులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భూదాన్‌పోచంపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**భూదాన్‌పోచంపల్లి** : మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2 అనంతరం ఉపాధ్యాయులు బి.నారాయణరెడ్డి, రమేశ్, విజయలక్ష్మి, విజయ రాణి, విజయరాణి, వితోభ, శ్రీధర్‌రావు, తనుజ, అరుణకుమారి, రమాదేవిలను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు బాలనర్సింహ, యాదగిరి, ప్రభాకర్, మాధవరెడ్డి, శ్రీను, అక్తర్, సంగీత, స్వప్న, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ** : మండలంలోని పహిల్వాన్‌పురంలో ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో 1992– 93 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, విజయ్ కుమార్, కృష్ణ స్వామి, శ్రీశైలం రెడ్డి, శ్రీనివాస్, జ్యోతి, వినోద, మంగమ్మ, రుక్కుంబాయి, మంజుల, ప్రేమలత, మాధవి పాల్గొన్నారు.


వలిగొండలో..

**చౌటుప్పల్** : మండల పరిధిలోని జైకేసారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–23 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మల, అమరేశ్వర్, గౌస్‌పాష, పాపయ్య, అనిత, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- నేటినుంచి తిరుమలనాథ స్వామి ఆలయ ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు


స్వామి వారి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

**బొమ్మలరామారం** : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాల పరిసర ప్రాంత ప్రజలతో పాటు హైదరాబాద్, నిజామాబాద్, మెదక్ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**బ్రహ్మోత్సవాలు ఇలా..**

స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను చీకటిమామిడి గ్రామం నుంచి ఆలయానికి వేద మంత్రోచ్ఛరణలు, భాజ భజంత్రీల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ద్రవిడ వేద పారాయణంతో అధ్యయన ఉత్సవాలు, ప్రబంధ సేవా కాలంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. 14,15వ తేదీల్లో స్వామి వారికి నిత్య పూజలతో అభిషేకం, సాయంత్రం సేవా కాలం,అధ్యయన ఉత్సవాలు రాత్రికి పరమ పదోత్సవం నిర్వహిస్తారు. 16వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీదేవి,భూ దేవి సహిత శ్రీ తిరుమల నాథ స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు. ఈ కల్యాణానికి మల్యాల గ్రామస్తులు ముత్యాల తలంబ్రాలు, తాళిబొట్టును సమర్పిస్తారు. స్వామి వారి కల్యాణంలో 111 మంది దంపతులు భాగస్వామ్యంతో భక్తి శ్రద్ధలతో జరుగుతుంది. అనంతరం అన్న ప్రసాద వితరణ. రాత్రి స్వామి వారికి హనుమంత సేవను నిర్వహిస్తారు.17వ తేదీ శుక్రవారం అభిషేకం, క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకుపూజ, రాత్రి స్వామి వారికి గరుడ సేవ నిర్వహిస్తారు. 18వ తేదీ శనివారం స్వామి వారికి అభిషేకం, సాయంత్రం సుదర్శణ హోమం, (ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కీ.శే మచ్చ చంద్రమౌళిగౌడ్) సీఎం యువసేన ఆధ్వర్యంలో స్వామి వారికి దివ్య విమాన రథోత్సవం, అన్నదానం. 19వ తేదీ ఆదివారం స్వామి వారికి చందోత్సవం, రాత్రి శ్రీ వారికి దోపోత్సవం, మొక్కుబడి సేవలు. 20వ తేదీ సోమవారం స్వామి వారికి చక్రవరి సేవ, మొక్కుబడి సేవలు, సాయంత్ర దేవుడితండా (బంజార)వాసులతో బండ్లు బోనాలు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు. 21వ తేదీ మంగళవారం ఉదయం అభిషేకం, పూజ హరతులు, సాయంత్రం మొక్కుబడి సేవలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 22వ తేదీ బుధవారం ఉదయం అభిషేకం, పూజ హరతులు, ఉగాది పండుగ రోజున పచ్చడి వితరణ, పంచాంగ శ్రవణం పండిత సన్మానం, స్వామి వారి ఉత్సవాలు ముగుస్తాయి.

**ఆలయ చరిత్ర**

చీకటిమామిడి గ్రామ పరిసరాలలో గల దోపు గుట్టలలో శ్రీమన్నారాయణ కటాక్షం ద్వాపర యుగంలో కొంత మంది మునుల తపస్సు మెచ్చిన శ్రీహరి ప్రత్యక్షమంగా సమీపంలో గల తామ్రపర్ణి నది ఒడ్డున స్వామి వారి దివ్యక్షేత్రం కావాలని మహర్షులు వారి మదిలోని కోరికను కోరినట్లు ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మినారసింహ చార్యులు తెలిపారు. దీంతో ఒక రోజు చిన్న బాలుడి రూపంలో ఒక పశువుల కాపరికి దర్శణమిచ్చిన స్వామి వారు ప్రస్తుత గర్భాలయం ఉన్న చోటుకి వెళ్లి అదృశ్యం కావడంతో పెద్ద శబ్ధం వచ్చి ఒక పెద్ద బండ రాయికి బాలుడి పరిమాణంలో స్వామి వారు వెలసిన రూపం కనిపించింది. దీంతో ఆచార్యులు, పురోహితులు, వేద పండితులు స్వయంభు స్వామి వారిని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిగా, తిరుమల నాథుడిగా నిత్య పూజలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ బహుల సప్తమి నుంచి ఉగాది పండుగ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ స్వామి వారి ఆలయాన్ని కృష్ణశిలలతో నిర్మించేందుకు కోటి రూపాయలకు పైగా నగదును విరాళంగా అందజేశారు. దీంతో పురాతన ఆలయం తొలగించి కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం జరుగుతుంది. త్వరలోనే స్వామి వారి ఆలయ పునర్మిర్మాణ పూర్తయి భక్తులు స్వామి వారి మూల విరాట్ దర్శణం ఇవ్వనున్నారు. ఈ యేడు మాత్రం బాలాలయం లోనే స్వామి వారి ఉత్సవాలు నిర్వహించనున్నారు.


తిరుమలనాథస్వామి మూల విరాట్

**పునర్నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం**



ఆలయం పునర్నిర్మాణంలో మా కుటుంబ సభ్యులందరం భాగస్వాములు అవుతున్నాం. మహా మండప నిర్మాణం కోసం అవసరమైన నిధులను విరాళంగా అందజేస్తాం. త్వరలోనే స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం.

– మచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ, చీకటిమామిడి

**ఏర్పాట్లు పూర్తి చేశాం**



పదిరోజుల పాటు శ్రీ తిరుమల నాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– రాగుల బలరామ్, ఆలయ కమిటీ చైర్మన్

## విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేత


మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న మాధవ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం:** మండలంలోని సర్వేల్ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థి, ఎస్‌ఆర్‌ఐ మాదిరెడ్డి మాధవరెడ్డి ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు ఎంజీరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. జామ్లాకు రూ.25వేలు, చంటికి రూ.15వేలు, బాలచందర్‌కు రూ.10వేలుతో పాటు 7గురి విద్యార్థులకు రూ.1000 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. దాత సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గీతా, అధ్యాపకుడు దామోదర్, పూర్వ విద్యార్థులు మహేశ్వర్, బద్రీ, కళ్యాణ్, గోపి, శ్రీనివాస్, సతీష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 5న ‘చలో ఢిల్లీ’

**చండూరు** : మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం పిలుపునిచ్చారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల చండూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించి సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనుంజయ్ గౌడ్, నరసింహ, వెంకన్న పాల్గొన్నారు.